

స్వాతంత్ర్య సమరయోధుడు ధర్మభిక్షం: మంత్రి 4లో


మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం | 27 | మార్చి | 2023 | పేజీలు : 4


# పబ్లిక్‌గా...ఎగవేతేనా...

**సూర్యాపేట మార్చి 26 మనం ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో.... 72 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ క్లబ్‌లో డాక్లర్‌లు లాయర్లు, ఉన్నత అధికారులు, ప్రముఖులు, వ్యాపారులు, పార్టీలకు అతీతంగా రాజకీయనాయకులు ఇందులో సభ్యులుగా ఉండి ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి ఒకరిని పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అనవాతిగా వస్తుంది... అయితే స్థిర చర ఆస్తులు కలిగి ఉన్న ఈ క్లబ్ కాలక్రమంలో అనేక అటుపోట్లను ఎదుర్కోంటు తన మనుగడను ఇప్పటి వరకు కొనసాగిస్తువస్తుంది.... కోట్ల విలువతో స్థలాలు కలిగి ఉన్న ఈ క్లబ్‌కు అనుసంధానంగా 52 దుకాణాలతో పాటు, పట్టణ రద్దీగా ఉండే ప్రాంతంలో పాతబస్టాండ్ సమీపంలో ఒక ఆడిటోరియం కూడా ఉన్నది. అదేకాకుండా పాత బస్టాండ్ స్థలం కూడా క్లబ్ ఆధీనంలో ఉన్నది.... ఈ క్లబ్ ఉన్న ఆస్తులను పరిరక్షించుకోవడం కమీటి సభ్యులకు తలకు మించిన భారంగా మారినట్లు తెలుస్తుంది.... ఆదాయ వనరులను ఎప్పటికప్పుడు సమకూర్చుకునే విషయంలో..... క్లబ్ పాలకవర్గానికి అనేక వడిదుడుకులు ఎదురవుతుండటం గమనార్హం... స్థిర ఆస్తులు, దుకాణాలపై లీజు ద్వారా సమకూరే



## ఏండ్లు గడుస్తున్నా ఫంక్షన్ హాల్ అద్దె చెల్లించరా
## రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న తంతు
## చోద్యం చూస్తున్న పాలక వర్గం
## పట్టించుకోని ఆడిటోరియం లీజుదారుడు
## గతంలో ఆర్డీఓ నోటీసు జారీ చేసినా బేఖాతరు
## రూ. 11 లక్షల చెల్లింపులో ఎడతేగని జాప్యం

ఆదాయాన్ని వసులు చేసుకునే విషయంలో కొందరి నుండి పాలక వర్గ కమీటికి అనేక అటుపోట్లు ఎదురవుతూ.... ఇబ్బందులు కలిగిస్తున్నట్లు తెలుస్తుంది.... ఇక విషయంలోకి వెళితే.. ఈ క్లబ్‌కు అనుసంధానంగా ఉన్న ఫంక్షన్ హాల్‌కు సంబంధించి సదరు లీజుదారుడు 2019 నుండి 2022 వరకు లీజు ఉండగా ఇందులో సంవత్సరానికి రూ. 5,50,000 చెల్లించాల్సి ఉండగా ఒక సంవత్సరం మాత్రమే క్లబ్‌కు లీజు చెల్లించి, మిగిలిన రెండు సంవత్సరాలకు సంబంధించి రూ. 11లక్షలను నేటి వరకు చెల్లించకపోవడం గమనార్హం.... గతంలో క్లబ్ పాలక వర్గం ఏర్పడకముందు క్లబ్‌కు గౌరవ అధ్యక్షుడుగా ఆర్డీఓ కొనసాగుతూ వస్తున్నారు... ఇదే హయంలో సదరు లీజుదారుడు రెండు రుసం చెల్లించక పోవడంతో ఆర్డీఓ రాజేంద్రకూమార్ నోటీసులను సైతం ఇవ్వడం జరిగింది. అయిన లీజుదారుడు దానిని పట్టించుకోక పోవడంతో క్లబ్ సభ్యుల్లో కొందరు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం చూస్తే పబ్లిక్ క్లబ్ ఆదాయానికి గండి కొట్టడమేనని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం 711 మంది క్లబ్ సభ్యులు ఉన్నారు. పబ్లిక్ క్లబ్‌లో సభ్యత్వం పొందాలంటే రూ. 25 వేలను చెల్లించాల్సి ఉంటుందన్న విషయం తెలిసిందే.... అయితే ఇటీవల క్లబ్ కమీటి సభ్యుల మీటింగ్‌లో ప్రస్తుత పాలక వర్గం సదరు లీజుదారుడు రెండు సంవత్సరాలగా చెల్లించాల్సిన డబ్బును చెల్లించకపోవడంతో 4లో...

### గతంలో నోటిసులు ఇచ్చిన మాట వాస్తవమే: ఆర్డీఓ

ఆడిటోరియంకు సంబంధించిన అద్దె బకాయిని చెల్లించాలని, సంబంధిత గుత్తెదారుడికి నోటిసులు ఇవ్వడం జరిగిందని ఆర్డీఓ రాజేంద్రకూమార్ ''మనం'' ప్రతినిధితో తెలిపారు. అయితే ప్రస్తుతం నూతన పాలక వర్గం ఏర్పడిన నేపథ్యంలో ఆడిటోరియంకు సంబంధించిన అద్దె బకాయి బాధ్యత ఆ కమిటీనే చూసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు

## నిర్లక్ష్యానికి నిలువుటద్దం సాగర్ స్పిల్ వే మరమ్మతులు

**నాగార్జునసాగర్, మార్చి 26 (మనం న్యూస్) :** తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు అన్నపూర్ణగా పిలవబడుతున్న కృష్ణా నదిపై ఆనాటి అధికారులు ఎంతో చెమటోడ్చి తరతరాలకు గుర్తుండి పోయేలా ఏర్పాటు చేసిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నేడు నిర్లక్ష్యానికి గురవుతుంది. ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేసినప్పుడు డ్యాం పునాదులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఆనాటి ఇంజనీర్లు స్పిల్ వే ఏర్పాటు చేసినారు. నేడు స్పిల్ వే తోపాటు డ్యాం పునాదులకు కూడా సుమారు 20 ఫీట్లు గుంతలు పడి నాగార్జున సాగర్ డ్యామ్ కి ప్రమాదం అనే పరిస్థితిలో అగమ్య గోచరంగా తయారైంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మార్చి నెలలో డ్యాం మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న నిధులు సద్వినియోగం చేయలేక కాలయాపనలతో కాలాన్ని



వేళ్ళబుచ్చినారు. జులై ఆగస్టు నెలల్లో నాగార్జునసాగర్ ఆనకట్ట నిండుతుంది, ఆనకట్ట నుండి నీటిని విడుదల చేసే సమయం ఆసన్నమయ్యే పరిస్థితులు రాగానే నిధులు, కాలాన్ని వెనుకకు నెట్టి వెళ్ళిపోతున్నాం. ఇటువంటి పరిస్థితులు ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో నాగార్జునసాగర్ ఆనకట్ట పరిస్థితికి మూల్యం చెల్లించుకోక తప్పదు .ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల ప్రజల పరిస్థితులు ఊహించలేము. సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో చేస్తున్న ఈ ప్రాజెక్టు మరమ్మతులు పూర్తిస్థాయిలో సత్ఫలితాలు ఇస్తుందనే విషయంప్రాజెక్టు ఇంజనీర్ల పై ఆధారపడి ఉంది. డిఎస్ఆర్పి కమిటీ రిపోర్టులు ప్రకారం ఆనకట్ట మరమ్మత్తులు ఎప్పటికప్పుడు చేయించాలని వారు సూచనలు ఇస్తూ ప్రతి సంవత్సరం వారు పర్యవేక్షణ చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్న ఇంజనీర్ల వైనం. ఇప్పటికైనా త్వరితగతిన నాగార్జునసాగర్ ఆనకట్టుకు సరైన మరమత్తులు చేస్తే కొంత కాలం పాటు సాగు, తాగు, విద్యుత్ శక్తి కొంతకాలం పాటు అనుభవించ గలుగుతాం అనే విషయాన్ని మంత్రులు, ఇంజనీర్లు గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.

## పురస్కారాల వెనుక సర్పంచ్‌ల కష్టం ఉంది

### గ్రామాలలో ముందెన్నడూ లేని పురోగతి
### అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి జగదీశ్ రెడ్డి

**నల్లగొండ, మార్చి 26 (మనం ప్రతినిధి) :** ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాల వెనుక సర్పంచ్ ల శ్రమ దాగి వుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. దానికి తోడు పంచాయతీ కార్యదర్శుల సమన్వయం ఉన్నందునే త్వరితగతిన తెలంగాణా పురోగతి సాధించిందని ఆయన చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతనే ఇంతటి అభివృద్ధి కి మూలంగా మారిందని ఆయన కొనియాడారు.ఆదివారం సాయంత్రం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పంచాయతీలకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ పురస్కారాల కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో ముందెన్నడూ లేని అభివృద్ధి జరగడం ఒక ఎత్తు అయితే ఈ దఫా సర్పంచ్ లుగా గెలిచి సేవలు అందించిన వారు అదృష్టవంతులు కావడం మరో ఎత్తు అంటూ ఆయన అభివర్ణించారు. సర్పంచ్ లుగా ఎన్నిక కాకముందు ఆయా గ్రామాల పరిస్థితులు తాజాగా ఉన్న పరిస్థితులు అన్వయించుకుంటే అభివృద్ధి లో వచ్చిన మార్పు ఇట్టే తెలిపోతుందన్నారు. వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు,అంతర్గత రహదారుల నిర్మాణాలు ఈ విషయాన్ని



దృవీకరిస్తున్నాయాన్నారు. దానికి తోడు మిషన్ కాకతీయ తో చెరువులలో జలకళ ఉట్టి పడుతుండగా మిషన్ భగీరథ తో త్రాగు నీటి కొరత మటుమాయం కావడం ఈ దఫా సర్పంచ్ లుగా గెలిచిన వారి పదవీ కాలంలో వచ్చిన అభివృద్ధి అని ఆయన చెప్పుకొచ్చారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతనే ముఖ్య కారణమని ఆయన కొనియాడారు. నిధులు సకాలం రావడం లేదంటూ కొందరు చిల్లర నాయకులు అసత్య ప్రచారానికి దిగుతున్నారని,వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం అభివృద్ధి లో పురస్కారం పొందిన సర్పంచ్ లు,అధికారులు మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు 4లో...

# కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 12వ వర్ధంతి

**చండూరు, మార్చి 26 (మనం న్యూస్) :** తెలంగాణ సాయుధ పోరాట యోధులు స్వాతంత్ర్య సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు ,సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 12వ వర్ధంతిని చండూర్ మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మాదగోని నరసింహ భవనం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకర్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య మాట్లాడుతూ త్యాగ పురుషుడు ప్రజల మనిషి ధర్మ భిక్షం అని అన్నరు. పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసిన సందర్భంగా ధర్మబిక్షం 480 మంది అభ్యర్థులపై భారీ మెజారిటీతో గెలుపొందడం వారి చేసిన త్యాగాలకు నిదర్శనమని కొనియాడారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్,సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పల్లె యాదయ్య,బోడ్డు వెంకటేశ్వర్లు,గీత



పనివారాల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంట రమేష్, గంట నగేష్, బండమీది వెంకన్న, నక్కపోతు ముత్తయ్య,కర్నాటీ వెంకటేశం, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్ పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో యాత్రకు అపూర్వ స్పందన

## – కొండేటి మల్లయ్య



**కేతేపల్లి, మార్చి 26 (మనం న్యూస్):** కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య.ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ... జోడో యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది.కార్యకర్తలు, నాయకులు వందలాదిగా పాల్గొని కొండేటి మల్లయ్యను ఆశీర్వదించారు.

ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించిన కొండేటి మల్లయ్య.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ మెంబర్ షిప్ కార్డులను పంపిణీ చేసి,గుడివాడ గ్రామంలో పలువురి కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేకతీరును వివరించారు.కేంద్ర, రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు సంక్షేమాన్ని వదిలి, కక్ష సాధింపులకు పాల్పడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జఠంగి వెంకటనర్సయ్య, గుడివాడ మాజీ సర్పంచ్ ఖిఓ. లతీఫ్, నకిరేకల్ మండల మాజీ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య, ఎంపీటీసీ గాజుల ప్రభాకర్, గుడివాడ గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి, బడుగుల శేఖర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల వేణు, దున్న కొండల్, ఏపూరి జగన్నాథ్, వార్డు మెంబర్, వేములకొండ సైదులు, వేములకొండ నర్సింహ, ఖమ్మంపాటి సతీష్, గద్దపాటి సతీష్, ఏ. నారాయణ, ఖిఓ. దస్తగిరి, చంద్రశేఖర్, గాజుల గోపి, రాచకొండ నాగభూషనం, టేకుల సుధాకర్, , గోలి సీతయ్య, పదిర గీత, ఆలకుంట్ల నర్సింహ, ఆలకుంట్ల సైదులు, రేపణి సత్తయ్య, కిరణ్, గ్యార గోపి, మంద భిక్షం, మాగి రాములు, కొడిదెల యాదయ్య, గుండ్లపల్లి మారయ్య, చిత్తలూరి వెంకన్న, చిత్తలూరి రాము, మంద వెంకయ్య, చిత్తలూరి పెద్దులు, చిత్తలూరి రాములు, చిత్తలూరి లక్ష్మయ్య, ఏడెల్లి నరేష్, ఏడెల్లి శ్రీను, గుండ్లపల్లి వెంకులు, చిత్తలూరి నర్సింహ, గాజులు చంధు, చేగోని నాగరాజు, పదిరె శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మ బిక్షం వర్ధంతి

## – నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం

**మునుగోడు, మార్చి 26 (మనం న్యూస్) :** తెలంగాణ సాయుధ పోరాట యోధులుమాజీ పార్లమెంట్ సభ్యుడు గీత పని వాళ్ళ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మ గోని భిక్షం 12 వర్ధంతిని మునుగోడు మండల కేంద్రంలోనీ బస్టాండ్ సెంటర్లో విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ బిక్షంజీవితం ఆదర్శమైందని ముందు తరాలకు వెలుగుని చూపిందని గీసే వాడికే చెట్టు దున్నేవారికి భూమి కావాలని పార్లమెంట్లో గలనెత్తిన మహానీయుడని వారన్నారు వారి ఆదర్శాలను తీసుకొని ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద పార్టీగా మారి దేశ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజల ఆస్తులు తనకు అనుకూలమైన పారిశ్రామిక వేతలు ఆదాని అంబానీ లాంటి వారికి చౌక ధారణ కట్టబెడుతూ ప్రభుత్వ ఆస్తులను దారతత్వం చేస్తూన్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మోడీనీ ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీ సభ్యత్వాని రద్దు చేయడం అప్రజాస్వామికమని అన్నారు కేంద్ర ప్రభుత్వం మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న, సిపిఐ మునుగోడు పట్టణ కార్యదర్శి కురుమూర్తి ముత్తయ్య, ఎం లింగస్వామి, సత్తయ్య, యాదయ్య, సైదులు పాల్గొన్నారు.



# ఉత్తమ గ్రామ సర్పంచ్ అవార్డు అందుకున్న మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్

**బీబీనగర్, మార్చి 26 (మనం న్యూస్) :** ఉమ్మడి జిల్లా జాతీయ పంచాయతీ పురస్కారాలలో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్ జిల్లా ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా భాగ్యలక్ష్మి శ్రీనివాస్ కు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హన్సి లేడీస్ ఎంపోరియం మ్యాచింగ్ సెంటర్ ప్రారంభం



**మాడుగులపల్లి, మార్చి 26 (మనం న్యూస్) :** మండల పరిధిలోని కన్నేకల్ గ్రామంలో సర్నాల నాగరాజు హన్సి లేడీస్ ఎంపోరియం, మ్యాచింగ్ సెంటర్ బొడ్రాయి దగ్గర మిర్యాలగూడ కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొని షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి లక్ష్మిరెడ్డి , చింతరెడ్డి యాదగిరి రెడ్డి, కాకునూరు వెంకన్న , కట్టెపల్లి కొండలు, తదితరులు పాల్గొన్నారు .

# నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**హాలియా, మార్చి 26 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ కేసీఆర్ గారు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటిఆర్ గారి ఆదేశాల మేరకు అనుముల మండలం రామడుగు గ్రామపంచాయతీ వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నాగార్జునసాగర్ శాసనసభ్యులు శ్రీ నోముల భగత్ కుమార్ గారి ఆధ్వర్యంలో తేదీ:27/03/2023 సోమవారం రోజు ఉదయం 11:00 గంటలకు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది.కావున అందరూ సకాలంలో హాజరు కాగలరని బీఆర్ఎస్ అనుముల మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మండలం లోని జడ్పిటిసి, ఎంపీపీ, మార్కెట్ చైర్మన్ లు, డైరెక్టర్లు,పిఎసిఎస్ చైర్మన్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,మండల, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

# ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తాం

## – టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండేటి మల్లయ్య



**నకిరేకల్, మార్చి 26, (మనం న్యూస్):** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని, ప్రజాస్వామ్యం కోసం పోరాటాలు కొనసాగిస్తామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండేటి మల్లయ్య అన్నారు. హైదరాబాదులోని గాంధీభవన్లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి మద్దతుగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న నిరసన దీక్షకు కొల్లేటి మల్లయ్య ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గంలో నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. దేశ ప్రజలంతా కేంద్ర రాష్ట్రాల్లో జరుగుతున్న అధికార దుర్వినియోగాన్ని గమనిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని వదిలిపెట్టిన ప్రభుత్వాలు ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తూ ఆనందిస్తున్నారని ఎద్దేవ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ పై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత నెలకొన్నదని, వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి, తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెప్పారు. నకిరేకల్ నుంచి హైదరాబాద్ కు వెళ్లిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి వెంకట నరసయ్య, పన్నాల రాఘవరెడ్డి, రాచకొండ లింగయ్య లింగాల వెంకన్న, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, ముక్కామల శేఖర్ యాదవ్, గుండా జలంధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**బీబీనగర్, మార్చి 26 (మనం న్యూస్) :** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ మండల నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మండలంలోని కొండ మడుగులో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫుట్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ పోటీల్లో మొదటి విజేతగా భువనగిరి భాను, ద్వితీయ విజేతగా బత్తుల సాయి కుమార్ ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీరా ఆయిలయ్య, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు ములగరం పాండు, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్, ఆరుముల్ల జహంగర్, కో ఆప్షన్ సభ్యుడు పెంటబొయిన ఎట్టయ్య, ఆరుముల్ల బాలరాజు, గాండ్ల కృష్ణ, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్ గౌడ్ , గ్రామశాఖ ఉపాధ్యక్షులు గాండ్ల బాలరాజు, నాయకులు ఎర్పుల ముత్యాలు, కడెం కిరణ్ కుమార్, వాకిటి అనిల్ రెడ్డి, శివగల్ల నరేష్, మంద భాస్కర్, గుండ్ల మహేష్, సిద్ధుల సందీప్, చిలకగూడెం గణేష్, బాబు, భాను, మణి, విష్ణు, సాయి పాల్గొన్నారు.

# ఘనంగా సాంబశివుడి 12వ వర్ధంతి



**భువనగిరి, మార్చి 26 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సమితి పొలిటికల్ బ్యూరో సభ్యులు కొనపూరి సాంబశివుడి 12వ వర్ధంతిని పురస్కరించుకొని కొనపూరి కవి కేసుత రాములు, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి సోదరుల అభిమాన ఆత్మీయులతో కలిసి నివాళిలు అర్పించటం జరిగింది. వర్ధంతి సందర్భంగా కొనపూరి సోధరులు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేయటం జరిగిందని వారి పోరాట స్మృతులను స్మరించుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి వారి శ్రేయస్సుకు సహకరించాలని కొనపూరి అభిమానులు అన్నారు. కొనపూరి సాంబశివుడి స్తూపం వద్ద భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి నివాళిలు అర్పించారు. మరియు కుటుంబసభ్యులు, అభిమానులతో స్తూపం వద్ద పెద్ద ఎత్తున జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి గ్రంధాలయ చైర్మన్ డా. అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా కో-ఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, భువనగిరి టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్, మండల అధ్యక్షులు జనగాం పాండు, మరియు జడ్పిటిసి బీరుమల్లయ, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, బి ఎస్ ఆర్ వి రాష్ట్ర నాయకులు స్వామీ యాదవ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ లలితా యాదవ్, బి ఎస్ ఆర్ వి నాయకులు కంకల కిష్టయ్య, బాలకృష్ణ, వీరేశం యాదవ్, అయోధ్య యాదవ్, సురేష్ యాదవ్, రమేష్, సిల్వేరు యేసు, సబ్బూరి రమేష్, మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, కౌసిల్లర్లు, చిందం మల్లికార్జున్, అంకర్ల మురళి, చిన్నం పాండు, ర్యాకెళ్ళ శ్రీనివాస్, మధు, పాండు, మల్లేష్ యాదవ్, అశోక్, అరవింద్, భూమండ్ల శ్రీశైలం, పాల్గొన్నారు.

# బీబీనగర్ మండలంలో చెలరేగి పోతున్న దుండగులు

**– వరుసగా జరుగుతున్న మేకల దొంగతనాలు...**



**బీబీనగర్, మార్చి 26 (మనం న్యూస్) :** మేకల చోరీల దుండగులకు అడ్డాగా బీబీనగర్ మండలం కేరాఫ్ గా మారినట్టుంది. ఈ క్రమంలోనే మండలంలోని పలు గ్రామాలలో వరుస చోరీలకు పాల్పడుతూ, జీవాలదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. తాజాగా ఆదివారం అర్ధరాత్రి కొండమడుగు గ్రామంలో తెల్జూరి మల్లేష్ అనే రైతు మంద నుంచి రూ. 2 లక్షల విలువైన 27 జీవాలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెల్లారు. విషయం తెలుసుకున్న గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు సోం రమేష్ బాదితుడిని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా బాధితుడిచే కలిసి స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కొలిచెల్మి ఐలయ్య, యాదవ నాయకులు ఊదరి ఐలయ్య, కోల ఐలయ్య, వంగూరి బాలరాజ్, వంగూరి మహేష్, కోల మల్లేష్, తెల్జూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో చిరు వ్యాపారులు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు...

**– యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ యధావిధిగా కొనసాగించాలి : పల్లా వెంకటరెడ్డి**



**యాదగిరిగుట్ట ,మార్చి 26 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణ బస్టాండు, పరిసర ప్రాంతాలను ఆదివారం రోజున సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా పార్టీ బృందం పరిశీలించి స్థానిక ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ దేవుడు ఉన్న యాదగిరిగుట్ట పట్టణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ యధావిధిగా కొనసాగించాలని అన్నారు. యాదగిరిగుట్ట దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టే ముందే ఇక్కడి స్థానిక శాసన సభ్యురాలు నాయకత్వంలో అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి ప్రజలతో చర్చించి సంతృప్తి పరిచి ప్రణాళికను ఏర్పాటు చేసుకొని నిర్మాణ పనులు చేపడితే ప్రజలకు సమస్యలు లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేదని అన్నారు. దేవాలయం బస్టాండ్ ఆధారంగా గతంలో నుండి వేలాదిమంది జీవన ఉపాధి పొందుతున్నారని అన్నారు. అందరి ఉపాధికి నష్టం జరిగే విధంగా ఇక్కడ నిర్ణయాలు జరుగుతున్నాయని అన్నారు. 30 సంవత్సరాల నుండి కొండపైకి ఆటోలు నడుపుకుంటూ ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులను నాలుగు ఘాటు రోడ్లు ఉన్నప్పటికీ కొండపైకి అనుమతించకపోవడం వలన ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఒక ఆటో కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని ఇది బాధాకరమని అన్నారు.1977 సంవత్సరంలో ఏర్పాటు చేసిన ఈ బస్టాండ్ ఆధారంగా షాపులు, చిరు వ్యాపారులు, లాడ్జిలు, హోటల్లు అన్ని రకాల వ్యాపారాలు నిర్వహించుకుంటూ వేలాదిమంది బస్టాండ్ ఆధారంగా ఉపాధి పొందుతున్నారని, బస్టాండ్ చుట్టూ పట్టణ ప్రజలు తమ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉన్నారని అన్నారు. యాదగిరిగుట్ట బస్టాండు దేవస్థానానికి అతి సమీపంలో వచ్చే భక్తులకు బస్సు దిగిన వెంటనే కొండపైకి చేరుకోవడానికి అత్యంత సౌకర్యంగా పట్టణ ప్రజల రవాణా ప్రయాణానికి ఈ బస్టాండు సౌకర్యంగా ఉందన్నారు. బస్టాండ్ ను తరలిస్తే వేలాదిమంది ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడతారని అన్నారు.బస్టాండ్ విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని సమస్యలు ఉత్పన్నమైనప్పుడు రాజకీయ పార్టీలు ఉద్యమాలు చేస్తాయని ప్రజలకు ఇబ్బంది జరగకుండా ఈ న్యాయమైన దానికి మా పార్టీ గా మద్దతిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ ప్రాంతపట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందుల పైన అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటుచేసి చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, పెరబోయిన మహేందర్, ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మంద శంకర్,బండి అనిల్ ,గుండ్లపల్లి శ్రీరామ్, బట్టు సతీష్ రాజ్, గుండు నరసింహ, బొజ్జ సాంబేష్, పేర బోయినబంగారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధమ ఉత్తమ అవార్డు అందుకున్న బొక్క వసుమతి జైపాల్ రెడ్డి



**బీబీనగర్, మార్చి 26, (మనం న్యూస్) :** జాతీయ పంచాయతీ పురస్కారాలలో బాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సామాజిక న్యాయం విభాగంలో ప్రధమ ఉత్తమ సర్పంచ్ గా బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామ సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డి ముందు వరుసలో నిలిచారు. దీంతో పాటు ఉత్తమ గ్రామపంచాయతి అవార్డును సైతం రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం జిల్లా కేంద్రంలో వసుమతి జైపాల్ రెడ్డి కి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, ఎంపీడీవో శ్రీవాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికీ అందరూ సహకరించాలి: సర్పంచ్ బంగారి జగన్ నాయక్



**చింతపల్లి మార్చి 26(మనం న్యూస్):** గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ నాయక్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం ప్రశాంతిపూరి తండాల్లో రూ. 20 లక్షలతో మంజూరైనా గ్రామపంచాయతీ భవనానికీ ఆదివారం స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు గ్రామంలోని ప్రజలకు పూర్తిస్థాయిలో తగిన మౌళిక వసతి సౌకర్యాల కల్పన కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. దేవరకొండ ఎమ్మెల్యేరమావత్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో దుసుకెళ్తూ....ఆదర్శ గ్రామాలుగా రుపుదిద్దుకుంటున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఇస్లావత్ పరమేష్, వార్డు సభ్యులు కౌసల్య, సుజాత, లలిత, పాండు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి

**...గాంధీభవన్‌లో సంకల్ప్ సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాలునాయక్**



**చింతపల్లి మార్చి 26(మనం న్యూస్):** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికమని టీపీసీసీ అధ్యక్షుడు, మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్(గాంధీభవన్‌లో ఆదివారం సంకల్ప్ సత్యాగ్రహ దీక్షలో పాల్గొని ఈ మేరకు విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాకలు సకాలంలో అందడంతో పాటు, వారి అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సీఎల్పీనేత కుందూరుజానారెడ్డి, భువనగిరి ఎంపీ కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్, టీపీసీసీ అధికార ప్రతినిధి ఎండి.సీరాజ్‌ఖాన్, పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న డా. శివప్రసాద్

**– పోటీ పరీక్షలకు హాజరవుతున్న నిరుద్యోగులకు ఇంటర్‌నెట్ సౌకర్యం**



**హుజూర్‌నగర్,మనంన్యూస్:** పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ డా. శివప్రసాద్ గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల సౌకర్యార్థం 6నెలల పాటు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు హాజరవుతున్న నిరుద్యోగ యువతియువకులకు ఇంటర్‌నెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయం డా. శివప్రసాద్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి రూ. 8వేల చెక్కును అందజేసి 6నెలల పాటు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించారు. డా. శివప్రసాద్ ఇంటర్‌నెట్ సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల గ్రంథాలయ పాఠకులు, నిరుద్యోగ యువతియువకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఇన్‌ఫ్రా వేముల నర్సయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, గ్రంథాలయ పాఠకులు, పాల్గొన్నారు.

# ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలి

## – సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు



**హుజూర్ నగర్,మార్చి26 మనంన్యూస్‌:** ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. ఆదివారం ధర్మభిక్షం 12 వర్థంతి సందర్భంగా సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తెలంగాణ రైతాంగ హక్కుల కోసం, గీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు పాలకూరి బాబు, దేవరం మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, జక్కుల రమేష్, శ్రీను, మామిడి నర్సయ్య, మల్లయ్య, వెంకటేశ్వర్లు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**గరిడేపల్లి, మార్చి 26, మనం న్యూస్‌:** అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలో గానుగబండ గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... ఏకరానికి రూ. 20వేల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అప్పయ్య, తిరపయ్య, ఆంజనేయులు, నబీసాహెబ్, పీర్‌సాహెబ్ పాల్గొన్నారు.

# జనచైతన్య యాత్రకు ఘనస్వాగతం



**గరిడేపల్లి,మార్చి26, మనం న్యూస్‌:** రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరివేక్షణకై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఆదివారం గరిడేపల్లి మండలంకు చేరుకుంది. ఈ పాదయాత్రలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి, జనచైతన్య యాత్ర కన్వీనర్ సుదర్శన్‌రావు, సీపీఎం జిల్లా కార్యదిర్శ మల్లు నాగార్జున్‌రెడ్డిలు పాల్గొన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రకు ఘనస్వాగతం పలికి వారికి మద్దతుగా ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి షేక్. యాకూబ్, వట్టికూటి అంజయ్య, మచ్చ గుర్వయ్య, బాబు, యాదగిరి, బాలయ్య, పుల్లయ్య, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



**గరిడేపల్లి,మార్చి26,మనంన్యూస్‌:** తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి బీఆర్ఎస్ పార్టీ వస్తుందని కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ కృష్ణనాయక్ అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే మళ్ళీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన వారిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. నేడు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఎంబీఆర్ ఫంక్షన్‌హాల్ నందు జరగనున్న ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, జోగు అరవిందరెడ్డి, గుత్తికొండ వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం

**తిరుమల గిరి మార్చి 26 మనం న్యూస్‌:** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తొండ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియంత పాలనను అంతమొందించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు పాలకుర్తి రాజయ్య, అర వింద్ రెడి, అంబేద్కర్, ఎంపిటిసి ధరావత్ జుమ్మిలాల్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు ధర్మభిక్షంః మంత్రి

**సూర్యాపేట మార్చి 26 మనం ప్రతినిధిః** స్వాతంత్ర్య సమరయోధుడు, అమరజీవి, మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం అని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ధర్మభిక్షం 12వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ధర్మభిక్షం చౌక్ నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సూర్యాపేట లోని పేద విద్యార్థులకు చదువుకోవడానికి పాఠశాలలు, వసతి గృహాలను ఏర్పాటు చేసిన ఘనుడు ధర్మభిక్షం అన్నారు. విద్యా వికాసానికి ఎనలేని కృషి చేశారని, అనేక కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికొరకు నిత్యం పోరాటాలను చేశారని పేర్కొన్నారు. గీత కార్మికుల కోసం ప్రభుత్వం నుండి పలు విధాలుగా ఆర్థిక సహాయాలను అందించారని తెలిపారు. నేటి యువతకు ఆయన ఆదర్శమని, స్ఫూర్తి ప్రధాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెడవాడ వెంకటేశ్వర్లు, మున్సిపాల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, నాయకులు మురుగుండ్ల లక్ష్మయ్య, గోపగాని రవి, కెక్కిరేణి నాగయ్య, సవరాల సత్యనారాయణ, రాము, సైదులు పాల్గొన్నారు.

# చెత్త బుట్టలు పంపిణి అభినందనీయంః చైర్ పర్సన్



**సూర్యాపేట టౌన్ మార్చి 26 మనం న్యూస్‌:** స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా పట్టణ ప్రజలకు సుధాకర్ పివిసి వ్యవస్థ యాజమాన్యం తడి, పొడి, హానికరమైన చెత్త బుట్టలను 3 రకాలుగా ఉచితంగా ఇవ్వడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని వివిఎన్ క్లేవ్ నందు సుధాకర్ పివిసి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, వాసుదేవ్‌ల సహకారంతో ఉచిత చెత్తబుట్టల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... స్వచ్ఛ సర్వేక్షన్‌లో తాము భాగమైన సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌కు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిఎన్ క్లేవ్ కమిటీ సభ్యులు, శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జనార్ధన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ ప్రభుత్వం పేదలకు భారంగా మారిందిః సంకినేని



**సూర్యాపేట టౌన్ మార్చి 26 మనం న్యూస్‌:** సిఎం కేసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు భారంగా మారిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బూత్ సశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, అల్పకాలిక్ విస్తారక్‌ల నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బిజెపి పాలిత రాష్ట్రాల కంటే తెలంగాణలో డిజిల్, పెట్రోల్ రేట్లు అధికమని అన్నారు. ఈ సంవత్సరంలో ఎన్నికలు ఉన్నాయి కనుకనే ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులపై కపట ప్రేమను కురిపిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నష్ట పరిహారం రూ. 7500ల గురించి చెప్పడంలేదని విమర్శించారు. నిరుద్యోగుల పక్షాన ఎల్లప్పుడు భాజాపా పోరాడుతూనే ఉంటుందన్నారు. అర్హత కలిగిన నిరుపేదలందరికి డబుల్ బెడ్‌రూమ్‌లను ఎందుకు ఇవ్వలేదో కేసిఆర్ సమాధానం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలోని కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రెండు ఒకటేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి కిషన్, ఎండి అబిద్, సలిగంటి వీరేంద్ర, చల్లమల్ల నరసింహ, రాంరెడ్డి, లక్ష్మణారావు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 15లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన

**తుంగతుర్తి మార్చి 26 మనం న్యూస్‌:** రూ. 15 లక్షలతో సిసి రోడ్లకు ఆదివారం శంకుస్థాపన చేసిన డిసిసిబి, డిసిఎమ్మెస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సహకారంతో నియోజకవర్గం అన్ని ర కాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సీతయ్య, రాములు, వెంకటేశ్వర్లు, చిట్యాల మల్లయ్య, యాదగిరి, దాసు, లింగయ్య, ఎంపిటిసి కవిత, ఎంపిపి శ్రీశైలం, సర్పంచ్ మామిడి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# తూముల పొన్నమ్మకు ఘన నివాళులు

**పెన్ పహడ్ మార్చి 26 మనం న్యూస్‌:** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు, రైతు బంధు సమితి సభ్యుడు ఇంద్ర సేనారావు తల్లి తూముల పొన్నమ్మ ఇటివల అనారోగ్యంతో మృతి చెందటంజరిగింది. ఆదివారం ఆమె పెద్ద కర్మకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, ఎంపిపి నెమ్మాది బిక్షం, జడ్పీటిసి మామిడి అనిత, నాయకులు యుగేందర్, నాగార్జున, వెంకటేశ్వర్లు, గోపి, రఫీ, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**తిరుమల గిరి మార్చి 26 మనం న్యూస్‌:** మున్సిపలిటీ కేంద్రంలోని వివేకానంద విద్యా మందిర్ 1997–98కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు నాటి స్మృతులను గుర్తు చేసుకుంటు, ఎంతో ఆహ్లాదంగా గడిపారు. ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముల నవీన్‌రెడ్డి, మంచాల నవీన్, మహ్మద్ వలి పాషా, రాజేష్, వేణు, సమ్మయ్య, పాల్గొన్నారు.

# పబ్లిక్ గా..... ఎగవేతేనా.....!

**(మొదటి పేజీ తరువాయి)** కమిటీ సభ్యులలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.. ఏలాగైన వసూలు చేసే విధంగా చూడాలంటు సభ్యులు తమ అభిప్రాయాన్ని కమిటీలో వ్యక్తం చేశారు... అధికార పార్టీని అడ్డం పెట్టుకుని కట్టవలిసిన డబ్బును మాఫి చేయించుకునేందుకు సంబంధిత విశ్వప్రయత్నం చేస్తు తెగ పైరవీలు చేస్తున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి.... మరికొందరు పాలకవర్గం సభ్యులు ఇదే తీరని బహిరంగంగానే తమ అసహనాన్ని వెళ్లగక్కుతున్నారు... అదే విధంగా ప్రస్తుత పాలకవర్గం పాత బకాయిలను సైతం వసూలు చేస్తున్న తీరు బాగానే ఉన్న కళ్యాణ మండప లీజుదారుని విషయానికి వచ్చే సరికి మీనవేశాలను లెక్కిస్తుందనే అభిప్రాయం కమిటీ సభ్యుల నుండే వినపడుతుంది..... ఏలాగైన రావాల్సిన బకాయిని పాలక వర్గం సభ్యులు వసూలు చేసి పబ్లిక్ క్లబ్‌కు వచ్చే ఆదాయానికి గండిపడకుండా చూడాలని కొరుతున్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం నడుస్తున్న దుకాణాలకు పది శాతం అద్దె పెంచాల్సి ఉండగా ఇదికూడా అమలు కావడంలేదని విమర్శలు గుప్పుమంటున్నాయి.

# పురస్కారాల వెనుక

**(మొదటి పేజీ తరువాయి)** లందుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ,సూర్యాపేట యాదాద్రి భువనగిరి, జడ్ పి చైర్మన్ లు బండా నరేందర్ రెడ్డి,గుజ్జ దీపికా యుగంధర్ రావు,ఎలిమినేటి సందీప్ రెడ్డి,శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,రవీంద్ర కుమార్ నాయక్,గాదరి కిశోర్ కుమార్,యన్.భాస్కర్ రావు,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నల్గొండ, సూర్యాపేట కలెక్టర్లు వినయ్ కృష్ణారెడ్డి,వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.